# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-07-2024** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రానికి నిధులు వచ్చేలా కృషి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.**

2. **వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు.**

3. **ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ, నియామకాలను చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.**

4. **తెలంగాణ మంత్రివర్గం ఈ నెల జూలై 25న సమావేశం కానుంది.**

5. **తెలంగాణలో రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.**

6. **వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని ఈ రోజు దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు.**

==========================

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రానికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిన్న ఉండవల్లిలో తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది. ఈ ఆ పార్టీ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు పాత్రికేయులతో మాట్లాడారు. పార్లమెంట్ సభ్యులందరికీ ఒక్కొక్కరికి రాష్ట్రంలోని ఒక మంత్రిత్వ శాఖను, కేంద్రంలోని ఒక మంత్రిత్వ శాఖను కేటాయించారన్నారు. తద్వారా రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వారధులుగా పనిచేసే బాధ్యతను అప్పగించారని తెలుపుతూ, వాయిస్ (30 సెకన్లు)

------------------------

భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో వర్షాలకు నెలకొన్న పరిస్థితులపై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో నిన్న మచిలీపట్నంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. అధికారులను వివరాలు

అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఎగువ నుండి వస్తున్న వరదను, ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్లకు సూచించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతంలో లోతట్టు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ, నియామకాలను చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలు శాఖలకు కమిషనర్లను, ఎండీలను, డైరెక్టర్లను, సంయుక్త కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలను నియమించింది. కేరళ నుంచి డిప్యుటేషన్ పై ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన ఐఏఎస్ అధికారి ఎం. కృష్ణతేజ ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా నియమించింది. గృహనిర్మాణ సంస్థ ఎండీగా ఉన్న పీఎస్ గిరీషాను పౌరసరఫరాల సంస్థ ఎండీగా బదిలీ చేసింది. కార్మిక శాఖ కమిషనర్‌గా ఉన్న ఎంవీ శేషగిరిబాబును స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీగా బదిలీ చేసింది. చేవూరు హరికిరణ్‌కు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు అప్పగించింది. చేనేత, జౌళి శాఖ కమిషనర్‌గా రేఖారాణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా సీహెచ్ శ్రీధర్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే పనులపై కేంద్ర మంత్రి నిన్న గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సమీక్షలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం, పనుల పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో సిటి స్కాన్, ఎయిర్ కండిషనర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పనపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

---------------------------

విశ్వ నగరంగా హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని గోపన్‌పల్లి పైవంతెనను ముఖ్యమంత్రి నిన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపన్‌పల్లి పైవంతెన ద్వారా శేరిలింగంపల్లి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణకు 65 శాతం ఆదాయం జంట నగరాల నుంచే వస్తోందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి హైదరాబాద్ విపత్తు పర్యవేక్షణ, రక్షణ వ్యవస్థను తీసుకువస్తున్నామని తెలిపారు. మూసీ నదిని అభివృద్ధి చేసేందుకు 1.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించామని, ఐదేళ్ళలో మూసీనదిని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహాయక మంత్రి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే పనులపై కేంద్ర మంత్రి నిన్న గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సమీక్షలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం, పనుల పురోగతిపై

అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో సిటి స్కాన్, ఎయిర్ కండిషనర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పనపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు.

---------------------------

తెలంగాణ మంత్రివర్గం ఈ నెల జూలై 25న సమావేశం కానుంది. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కానుందని ప్రభుత్వవర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో బడ్జెట్ ఆమోదంతో పాటు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, 6 హామీల అమలుతో పాటు తెలంగాణ రాష్ట్ర చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పువంటి అంశాలపై చర్చించే అవకాశం ఉందని ప్రభుత్వవర్గాలు తెలిపాయి. కాగా ఈ నెల 23వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 24వ తేదీ నుంచి మండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. ఈ నెల 25వ తేదీ తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుందని అధికారులు తెలిపారు. మరోవైపు బడ్జెట్ శాసనసభ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

తెలంగాణలో రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని, దీనిపై ప్రచారాలను రైతులు నమ్మవద్దని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. 2లక్షల రూపాయల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ అవుతుందని తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన 11 లక్షల 50 వేల మంది రైతులకు 6098 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశామని చెప్పారు. రుణమాఫీపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీపై రైతులకు సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని మంత్రి తెలిపారు.

---------------------------

తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. ఈ క్రమంలో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం 57,171 క్యూసెక్కులుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు ఉండగా ప్రస్తుతం నీరు 811.50 అడుగులుగా ఉన్నట్లు చెప్పారు. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టిఎంసీలు కాగా ప్రస్తుతం 35.1774 టీఎంసీల వరద నీరు వచ్చి చేరినట్లు తెలిపారు. మరోవైపు వరద భారీ చేరుతుండటంతో శ్రీశైలం జలాశయంలోని కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు.

---------------------------

తెలంగాణలో రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని, దీనిపై ప్రచారాలను రైతులు నమ్మవద్దని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. 2లక్షల రూపాయల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ అవుతుందని తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన 11 లక్షల 50 వేల మంది రైతులకు 6098 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశామని చెప్పారు. రుణమాఫీపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీపై రైతులకు సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని మంత్రి తెలిపారు.

---------------------------

పశ్చిమ–వాయువ్య దిశగా ఒడిశా, ఛత్తీస్‌గడ్ మీదుగా వాయుగుండం ఏర్పడిందని రానున్న 24 గంటల్లో క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ రోజు ఉత్తరకోస్తా జిల్లాలలో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సహాయక చర్యల కోసం విపత్తు నిర్వహణ బృందాలను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

---------------------------

తెలంగాణలో పాఠశాలల వేళలను మారుస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల సమయాలకు అనుగుణంగా ఉన్నత పాఠశాలల సమయాల్లో మార్పు చేస్తున్నట్టు తెలిపింది. ఉన్నత పాఠశాల సమయాలను ఉదయం 9.30 నుంచి 9 గంటలకు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాయకాలం 4.45కి బదులుగా 4.15 గంటలకు పని వేళలు ముగుస్తాయని తెలిపింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా ప్రస్తుతం అమలులో ఉన్న ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4గంటల వరుకు పని వేళలు కొనసాగుతాయని పేర్కొంది. ఈమేరకు పాఠశాలల వేళలను అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

---------------------------

వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హైద్రరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు మెరుపులుతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొమరం భీం, ఆసిఫాబాద్ , మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి , ములుగు,భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ , వరంగల్ , హన్మకొండ జిల్లాలో పసుపు రంగు హెచ్చరికను జారీ చేసింది.

---------------------------